


RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక

TELANGANA RISING GLOBAL SUMMIT

నల్లగొండ | epaper.news war.com | మంగళవారం 24, మార్చి 2026 | సంపుటి :16 సంచిక :6 | ఎడిటర్: నటవా కృష్ణారావు | పేజీలు : 4 , వెల.2.00


# మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు?

- తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్
- కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం
- ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ
- అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దు
- అసత్య ప్రచారాలు చేయొద్దు..
- గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్

వివరాలు 2లో..



తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను బయటకు తరలిస్తామని తెలిపారు. ఈరోజు(సోమవారం) శాసనమండలిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నా మని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.

## ఘోర ప్రమాదం: మాగంటి గోపినాథ్ కుమార్తెలకు గాయాలు

2



హైదరాబాద్ శివార్లలోని ఔటర్ రింగ్ రోడ్డులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జూబ్లీహిల్స్ దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ కుమార్తెలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో పెద్ద కుమార్తె పరిస్థితి విషమంగా ఉండగా, రెండో కుమార్తె చికిత్స పొందుతున్నారు. నిన్న(ఆదివారం) అర్ధరాత్రి సమయంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి గచ్చిబౌలి వైపు ప్రయాణిస్తున్న కారు, ముందు వెళ్తున్న (డీసీఎం) వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో, కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులు గాయాలపాలయ్యారు. మాగంటి గోపినాథ్ కుమార్తెలు, ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిలో ఉన్నారు.

## బీజేపీ నేతలను అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్య.. సీఎంపై కిషన్‌రెడ్డి ధ్వజం

2



సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజాగ్రహాన్ని అణిచివేయలేరని చెప్పుకొ చ్చారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదని అన్నారు.


## కోర్టు ధిక్కరణను ఉపేక్షించేది లేదు.. తెలంగాణ ఫైనాన్స్ సెక్రటరీపై హైకోర్టు ఆగ్రహం..

2





తెలంగాణ ఫైనాన్స్ సెక్రటరీపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పెండింగ్‌లో ఉన్న బకాయిలను త్వరితగతిన చెల్లించాలని గత ఏడాది ప్రభుత్వానికి, ఫైనాన్స్ సెక్రటరీకి హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. అయినా కూడా బకాయిలు చెల్లించకపోవడంతో కోర్టు ధిక్కరణ కింద రిటైర్డ్ ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. నేడు (సోమవారం) వ్యక్తిగతంగా విచారణకు హాజరై వివరణ ఇవ్వాలని ఫైనాన్స్ సెక్రటరీకి గతంలో హైకోర్టు ఆదేశించింది.

## క్షిపణిపై శాంతి సందేశం.. ఇజ్రాయెల్ పైకి ప్రయోగించిన ఇరాన్..




2

## పశ్చిమాసియాలో కోటి మంది భారతీయుల రక్షణ చర్యలు: ప్రధాని



పశ్చిమాసియాలో పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. సోమవారం లోక్‌సభను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశ్చిమాసియాలో కోటి మంది భారతీయులు పనిచేస్తున్నారని.. యుద్ధక్షేత్రంలో ఉన్న భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టామని తెలిపారు. పశ్చిమాసియాలో చిక్కుకున్న భారతీయుల రక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని.. ఇందులో 24 గంటల పాటు కంట్రోల్‌రూమ్‌లు, హెల్ప్‌లైన్లు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఇప్పటివరకు 3.75 లక్షల మంది భారతీయులు సురక్షితంగా వెనక్కు వచ్చారని ప్రధాని తెలిపారు. ఇక, పశ్చిమాసియాతో భారత్ కు లోతైన వ్యాపార సంబంధాలున్నాయని మోడీ చెప్పారు. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందని తెలిపారు.

## ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు



ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దానం నాగేందర్ పార్టీ మారలేదంటూ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టులో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సవాల్ చేశారు.

వార్త 2లో

## బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు: హరీశ్ రావు

హైదరాబాద్:

బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో పెట్టారని తెలిపారు. కానీ, ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.12 వేలకు తగ్గించారని ధ్వజమెత్తారు. మూడో పంటకు రైతు బంధు ఇవ్వాలని అడిగిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఒక సీజన్‌కే ఇస్తున్నారని పేర్కొన్నారు. ఒక సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాజఫీ చేశామరి గొప్పలు చెప్పుకున్నారని అన్నారు. మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లు ఎకరాకు రూ.15వేల చొప్పున రైతుభరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే.. రైతు భరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. రెండో బడ్జెట్‌లో పెట్టిన పంటల బీమా ఈ బడ్జెట్‌లో మాయమైందని అన్నారు.





2

## శోభాయాత్ర ప్రశాంతంగా సాగేలా ఏర్పాటు చేస్తున్నాం: సీపీ సజ్జనార్

# మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు?:

### తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్
### కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం
### ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ
### అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దు
### అసత్య ప్రచారాలు చేయొద్దు..
### గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను బయటకు తరలిస్తామని తెలిపారు. ఈరోజు(సోమవారం) శాసనమండలిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నా మని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

#### అసత్య ప్రచారాలు చేయొద్దు..

పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు



వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

#### ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం..

మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు.

అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

#### వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి..

హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు. హైదరాబాద్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో ఐదు మెట్రో నగరాలైన హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు అత్యంత కీలకమైనవని చెప్పుకొచ్చారు. పెట్టుబడులను నగరాల నిర్మాణం, నిర్వహణ నిర్దేశిస్తాయని అన్నారు. నగరాలపైనే రాష్ట్రాల ప్రగతి ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఢిల్లీలో కాలుష్యం వల్లే స్కూల్స్, ఆఫీసులకు సెలవులు ఇస్తున్నారని ప్రస్తావించారు. ముంబైలో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. చెన్నై, బెంగళూరులోనూ ట్రాఫిక్ కష్టాలు తప్పట్లేదని అన్నారు. మానవ తప్పిదాల వల్లే అనేక కష్టాలు వస్తున్నాయని ప్రస్తావించారు. హైదరాబాద్ అంటే లేక్స్ అండ్ రాక్స్ సిటీ అని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీగా పిలుస్తున్న ప్రాంతం ఒకప్పుడు ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

## ఘోర ప్రమాదం: మాగంటి గోపినాథ్ కుమార్తెలకు గాయాలు

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

హైదరాబాద్ శివార్లలోని ఔటర్ రింగ్ రోడ్డులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జూబ్లీహిల్స్ దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ కుమార్తెలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో పెద్ద కుమార్తె పరిస్థితి విషమంగా ఉండగా, రెండో కుమార్తె చికిత్స పొందుతున్నారు. నిన్న(ఆదివారం) అర్ధరాత్రి సమయంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి గచ్చిబౌలి వైపు ప్రయాణిస్తున్న కారు, ముందు వెళ్తున్న (డీసీఎం) వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో, కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులు గాయాలపాలయ్యారు. మాగంటి గోపినాథ్ కుమార్తెలు, ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిలో ఉన్నారు. ఈ ఘటనపై సమాచారం అందగానే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

#### డీసీఎంను ఢీకొన్న కారు..

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో ఉన్న య్రూూ (తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ) సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు తెలిపారు. అర్ధరాత్రి సమయంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి గచ్చిబౌలి వైపు వస్తుండగా నార్సింగి సమీపంలో ఈ ఘటన జరిగింది. రోడ్డుపై ముందు వెళ్తున్న ఒక డీసీఎం వాహనాన్ని మాగంటి గోపీనాథ్ కుమార్తెలు ఉన్న కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద సమయంలో కారులో మొత్తం ముగ్గురు ఉన్నారు. అందులో మాగంటి గోపీనాథ్ ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

#### క్షతగాత్రుల పరిస్థితి..

ఈ ప్రమాదంలో మాగంటి పెద్ద కుమార్తెకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. రెండో కుమార్తె స్వల్ప గాయాలతో క్షేమంగా ఉన్నట్లు తెలుస్తోంది. బాధితులను వెంటనే గచ్చిబౌలిలోని హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం అక్కడ వారికి అత్యవసర వైద్య చికిత్స కొనసాగుతోంది.

#### పోలీసుల ప్రాథమిక దర్యాప్తు..

నార్సింగి పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. కారు అతివేగం కారణంగానే నియంత్రణ కోల్పోయి డీసీఎంను ఢీకొట్టినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఎయిర్‌పోర్ట్ నుంచి తిరిగి వస్తున్న సమయంలో ఈ విషాదం చోటుచేసుకుంది.

## బీజేపీ నేతలను అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్య.. సీఎంపై కిషన్‌రెడ్డి ధ్వజం

ఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులు, నిర్భంధాలతో ప్రజాగ్రహాన్ని అణిచివేయలేరని చెప్పుకొ చ్చారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదని అన్నారు.

#### ప్రతిపక్షాలకు ఆ హక్కు లేదా..?

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సహా సీనియర్ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వంలో నెలకొన్న అభద్రతాభావానికి అద్దంపడుతోందని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. తెలంగాణలో ప్రజల సమస్యలపై ప్రభుత్వ తీరును నిరసించే హక్కు కూడా ప్రతిపక్షాలకు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని ఆగ్రహించారు. తెలంగాణలో ప్రజాస్వామ్య పాలన నడుస్తోందా..? లేక పోలీస్ బలగాలతో పాలిస్తున్నారా..? అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న బీజేపీ నేతలను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని హెచ్చరించారు. పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన సాగించాలనుకోవడం ప్రభుత్వ భ్రమ మాత్రమేనని చెప్పుకొచ్చారు. అరెస్టులు, లాఠీచార్జీలతో ప్రజాసమస్యలపై బీజేపీ చేస్తున్న పోరాటాన్ని అణచివేయలేరని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## కోర్టు ధిక్కరణను ఉపేక్షించేది లేదు.. తెలంగాణ ఫైనాన్స్ సెక్రటరీపై హైకోర్టు ఆగ్రహం..

హైదరాబాద్,

తెలంగాణ ఫైనాన్స్ సెక్రటరీపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పెండింగ్‌లో ఉన్న బకాయిలను త్వరితగతిన చెల్లించాలని గత ఏడాది ప్రభుత్వానికి, ఫైనాన్స్ సెక్రటరీకి హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. అయినా కూడా బకాయిలు చెల్లించకపోవడంతో కోర్టు ధిక్కరణ కింద రిటైర్డ్ ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. నేడు (సోమవారం) వ్యక్తిగతంగా విచారణకు హాజరై వివరణ ఇవ్వాలని ఫైనాన్స్ సెక్రటరీకి గతంలో హైకోర్టు ఆదేశించింది.నేడు కోర్టుకు వ్యక్తిగతంగా ఫైనాన్స్ సెక్రటరీ హాజరు కాకపోవడంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ రోజు విచారణకు హాజరు కావాల్సిందేనని సెక్రటరీని హైకోర్ట్ ఆదేశించింది. అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున ఆయన హాజరు కాలేకపోయారని ప్రభుత్వం




తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. హైకోర్టు స్పందిస్తూ.. 'ఈరోజు అర్ధరాత్రి వరకు కోర్టు హాలులోనే ఉంటాము. వ్యక్తిగత హాజరుకు ఎట్టి పరిస్థితుల్లో మినహాయింపు ఇచ్చే ప్రసక్తి లేదు. ఏడాది క్రితమే బకాయిలు చెల్లించాలని ఆదేశాలు ఇచ్చాము'..'కోర్టు ధిక్కరణ కింద నోటిసులు ఇచ్చి ఆరు నెలలు అయింది. ఈ కాలంలోనే పదుల సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు మరణించినట్లు వార్తలు వచ్చాయి. అసెంబ్లీ సమావేశాలు ఉన్నట్లు ఆర్థిక శాఖ కార్యదర్శికి ముందే తెలుసు కదా ?. ముందే న్యాయస్థానం అనుమతి తీసుకోవాల్సి ఉండేది. కోర్టు ధిక్కరణ అంశాలను ఉపేక్షించేది లేదు' అని స్పష్టం చేసింది.

## ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దానం నాగేందర్ పార్టీ మారలేదంటూ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టులో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సవాల్ చేశారు. దీనిపై సోమవారం విచారణ జరిపిన హైకోర్టు ఎమ్మెల్యే దానం నాగేందర్‌తోపాటు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో వివరణ ఇవ్వాలని వారిని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను ఏప్రిల్ 16కు వాయిదా వేసింది. 2023 ఏడాది చివరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా దానం నాగేందర్ బరిలోకి దిగి గెలిచారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది.పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ అసెంబ్లీ స్పీకర్‌ను బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు కోరారు. దీనిపై స్పీకర్ విచారణ చేపట్టకపోవడంతో.. వారు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ విచారణ జరిపి.. ఎవరూ పార్టీ ఫిరాయింపునకు పాల్పడలేదని తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలో దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీఫారమ్ తీసుకుని ఎంపీగా దానం నాగేందర్ ఎన్నికల్లో పోటీ చేశారని బీజేపీ ఎమ్మెల్యే పిటిషన్ దాఖలు చేశారు. ఆయన తీసుకున్న జీతభత్యాలను వెనక్కి తీసుకోవాలంటూ కోర్టులో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.

## క్షిపణిపై శాంతి సందేశం.. ఇజ్రాయెల్ పైకి ప్రయోగించిన ఇరాన్..

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

ఇరాన్ తాజాగా ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్ నగరంలోని కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. పలు ప్రాంతాలపై క్షిపణులతో విరుచుకుపడింది. యుద్ధం ముగించాలని కోరుతూ స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ ఇరు పక్షాలకు ఇటీవల విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. ఆ శాంతి సందేశాన్ని క్షిపణులపై అంటించి మరీ, వాటిని ఇజ్రాయెల్ పైకి ఇరాన్ ప్రయోగించింది. ఇరాన్ మీడియా విడుదల చేసిన ఓ వీడియోలో ఐఆర్‌జీసీ అధికారి ఒకరు క్షిపణిపై స్టిక్కర్లు అంటిస్తున్నట్టు కనబడుతోంది .ఇరాన్‌పై దాడి సమర్థనీయం కాదని, ఇది అమానవీయ చర్య అని, వెంటనే యుద్ధాన్ని ముగించాలని ఇటీవల స్పెయిన్ ప్రధాని సాంచెజ్ వ్యాఖ్యానించారు. ఆయన మాటలను ప్రస్తావిస్తూ.. 'నిస్సందేహంగా, ఈ యుద్ధం చట్ట విరుద్ధం మాత్రమే కాదు.. అమానుషం కూడా. ధన్యవాదాలు ప్రధానమంత్రి గారూ' అని రాసి ఉన్న స్టిక్కర్‌ను క్షిపణిపై అంటించి ఇజ్రాయెల్ పైకి ప్రయోగించారు. ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది.

## శోభాయాత్ర ప్రశాంతంగా సాగేలా ఏర్పాటు చేస్తున్నాం: సీపీ సజ్జనార్

హైదరాబాద్,

శ్రీరామ నవమిని పురస్కరించుకుని ప్రతిఏటా హైదరాబాద్‌లో వైభవంగా శ్రీరాముని శోభాయాత్రను నిర్వహిస్తారు. ఈ సారి కూడా శోభయాత్రను నిర్వహిం చేందుకు సన్నాహాలు ప్రారంభించారు. హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఉత్సవ కమిటీ నిర్వహకులతో సమావేశం అయ్యారు. నగరంలో శ్రీరాముని శోభయాత్రలో నిర్వాహకులు కొన్ని నియమాలను తప్పకుండా పాటించాలని చెప్పారు.సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. 'శ్రీరామ నవమి ఉత్సవ కమిటితో సమన్వయ సమావేశం నిర్వహించాం. 16 ఏళ్లుగా శోభయాత్ర సమర్థవంతగా, విజయవంతంగా జరుగుతుంది. ఈ సారి కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తాం. అందరి సహకారంతో ఈ యాత్రను ప్రశాంతంగా సాగేల ఏర్పాట్లు చేస్తున్నాం. శోభాయాత్ర కమిటీ కొన్ని విషయాలను మా ముందు ఉంచారు.. వాటిని పరిశీలిస్తాం' అని ఆయన వెల్లడించారు.'అలానే ప్రభుత్వ, పోలీస్ శాఖ తరపు నుంచి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం. శోభాయాత్రకు సుమారుగా 3000 మంది పోలీసులు భద్రత విధుల్లో ఉంటారు. చైన్ స్నాచింగ్, ఇతర ఘటనలు జరగకుండా క్రైమ్ టీమ్స్‌ను, షీ టీం(రాష్ట్రవ ంఘుఎం)లను మోహరిస్తాం. శోభాయాత్ర జరిగే తీరును డ్రోన్లతో పర్యవేక్షిస్తాము . ఈ యాత్ర సాగే మార్గాలు సీసీ టీవీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా నిరంతర నిఘాని కొనసాగిస్తాం. గతేడాది వెహికల్ బ్రేక్‌డౌన్ కారణంగా శోభాయాత్ర నెమ్మదించింది. ఈసారి అలాంటి సమస్యలు లేకుండా శోభాయాత్రను అనుకున్న సమయానికి పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటాం' అని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు.

## మహిళలకు ఏటా రూ. 40వేల ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ:

2027లో జరగనున్న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే ్రూ పెన్షన్ పథకం కింద నిరుపేద మహిళలకు ఏటా రూ. 40,000 ఆర్థిక సహాయం అందిస్తామని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ తెలిపారు. సోమవారం లక్నోలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..మహిళల ఆర్థిక స్థితిని మెరుగుపరచడం, వారికి మరింత స్వయంప్రతిపత్తిని కల్పించడంపై తమ పార్టీ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత లక్ష్యంగా గతంలో అమలులో ఉన్న పథకాలను తిరిగి ప్రారంభించడం, అలాగే కొత్త పథకాలను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. సమాజంలో మహిళలు ఒక కీలక భాగమని, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి వారి పురోగతి అత్యంత ముఖ్యమని యాదవ్ అన్నారు. మహిళలను గౌరవించేందుకు, వారికి అండగా నిలిచేందుకు 'రాణి లక్ష్మీబాయి' వంటి గత పథకాలను తిరిగి తీసుకురావాలని తమ పార్టీ యోచిస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యంగా బలహీన వర్గాలకు చెందిన మహిళలకు సామాజిక, ఆర్థిక సమానత్వాన్ని కల్పించే దిశగా కొత్త కార్యక్రమాలను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దడంలో మహిళా సాధికారత కీలక పాత్ర పోషిస్తుందని యాదవ్ పేర్కొన్నారు.



న్యూస్ వార్
వార్తా పత్రిక

**సంపాదకీయం...**

# ఐకానిక్ టవర్‌గా అసెంబ్లీ నిర్మాణం

## మంత్రి నారాయణ వెల్లడి

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులపై రాష్ట్ర మున్సిపల్, పరిపాలన శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక అప్‌డేట్స్ ఇచ్చారు. అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ టవర్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఐకానిక్ కట్టడాలుగా నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల విశిష్టతను, నిధుల సమీకరణను మంత్రి నారాయణ వివరించారు. అమరావతి అసెంబ్లీ భవనాన్ని 250 మీటర్ల ఎత్తులో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ భవనంపైకి ప్రజలు వెళ్లి మొత్తం అమరావతి నగరాన్ని వీక్షించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోని ఉత్తమ అసెంబ్లీ భవనాల్లో ఒకటిగా ఇది నిలుస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ, హైకోర్టుతో పాటు మరో ఐదు ఐకానిక్ టవర్లను అత్యద్భుతంగా నిర్మిస్తున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. ఐకానిక్ భవనాలు కాబట్టి సాధారణ భవనాల కంటే వీటికి ఖర్చు కొంత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లోని ఐకానిక్ భవనాల రేట్లతో పోల్చి వీటిని చూస్తున్నామని, ఎస్‌ఆర్ (÷ూఖీ) రేట్ల ప్రకారం నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ




పారదర్శకంగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాజధాని పనుల కోసం భారీ ఎత్తున నిధులను ప్రభుత్వం సమకూర్చుకుంటోందని మంత్రి నారాయణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 15 వేల కోట్లు, హడ్కో ద్వారా మరో రూ. 11 వేల కోట్లు సమకూర్చుకుంటున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

## ఇజ్రాయెల్

# అణ్వస్త్రదాడి చేసేనా?

**అంతర్జాతీయ చర్చలలో కొద్ది రోజులుగా ఆందోళనకరమైన మాట ఒకటి వినవస్తున్నది. ఇరాన్‌పై మూడు వారాల యుద్ధంలో ఏ ఒక్క లక్ష్యాన్నీ సాధించలేకపోయిన ఇజ్రాయెల్, రాగల వారాలలో కూడా అందుకు అవకాశాలు కనిపించని స్థితిలో చివరకు అణ్వస్త్ర ప్రయోగం 'చేసినా చేయవచ్చు'నని. ఈ మాటలు మొదటి 12 రోజుల యుద్ధం జరిగినాక నెమ్మదిగా మొదలై, క్రమంగా పెరుగుతున్నాయి. మామూలుగానైతే ఇంత తీవ్రమైన ఉహాగానాలకు విలువ ఉండకూడదు. కాని, ఆ పని 'జరిగినా జరవచ్చు'నని అనుమానించే నిపుణుల సంఖ్య పెరుగుతుండటానికి ఏకైక కారణం ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహూ- స్వభావం. పాలస్తీనాపట్ల, మొత్తం పశ్చిమాసియాపట్ల, ఇరాన్‌పట్ల ఇజ్రాయెల్ మౌలిక విధానాలు మొదటినుంచి తెలిసినవే. కాని నెతన్యాహూ విధానాలే గాక, వ్యక్తిగత స్వభావం అతి ప్రమాదకరమైనది.**

అందుకు ప్రత్యక్ష సాక్షంగా గాజా మారణకాండ ప్రపంచం కళ్లముందు నిలుస్తున్నది. నెతన్యాహూ ఎందుకైనా తెగించవచ్చుననే భయం మెల్లమెల్లగా మొదలవుతున్నది అందువల్లనే. స్థానిక కళాకారుల ఉత్పత్తులు ఎడిటోరియల్ వార్తలు వాస్తవానికి ఇరాన్‌పై ప్రస్తుత యుద్ధ నిర్ణయంగాని, ఇంకా చెప్పాలంటే నిరుడు జూన్‌లో జరిపిన దాడులుగాని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తనంతటతాను చొరవ చేసి తీసుకున్నవి కావన్నది ప్రపంచానికి ఈసరికి స్పష్టమైంది. ట్రంప్ అంతిమ లక్ష్యాలు ఏవైనా ఆయన చేస్తుందినది మాత్రం మధ్యవర్తి దేశాల ద్వారా ఇరాన్‌తో చర్చలు. ఇరాన్ నిరుడు జూన్ సమయంలోగాని, ఇపుడు గాని కొన్ని ముఖ్యమైన రాజీలకు సిద్ధపడిందన్నది కూడా తెలిసిన విషయమే. కాని ఎపుడు కూడా రాజీ ఇష్టం లేనిది నెతన్యాహూకు మాత్రమే. అమెరికా లక్ష్యాలు వేరు, తన లక్ష్యాలు వేరు. కనుక, చర్చలకు, రాజీలకు గతంలోవలెనే ఈసారి కూడా భంగం కలిగించబూనారు. ఆయన లక్ష్యాలు ఒకవేళ ఏదో రూపంలో పాలస్తీనా ఏర్పాటుకు అమెరికా అంగీకరించినా అది ఎట్టి పరిస్థితులలో నెరవేర నివ్వకపోవటం; గాజా, వెస్ట్ బ్యాంక్‌లతోపాటు సిరియా, జోర్డాన్, లెబనాన్‌లలోని భూభాగాలు ఆక్రమించి గ్రేటర్ ఇజ్రాయెల్ ఆవిష్కారం; ఇరాన్‌ను భిన్నాభిన్నం చేసి అరాచకంగా మార్చి, అక్కడ తమ అనుకూలురు అధికారానికి వచ్చేట్లు చూడటం. రాజకీయాలకు డ్రగ్స్ పంకిలం.. పార్టీ పెద్దల ఉదాసీనం పశ్చిమాసియాలో అమెరికా ప్రయోజనాలకు ఇజ్రాయెల్ అతి కీలకమన్నది అక్కడి అధ్యక్షులు మొదటి నుంచి స్వయంగా చెప్పేమాట. గత సంవత్సరం చివరిలో ట్రంప్ ప్రకటించిన 'జాతీయ భద్రతా వ్యూహ పత్రం' లోనూ ఆ విషయం తిరిగి ప్రకటించారు. కాని రెండు విషయాలు గుర్తించాలి. పశ్చిమాసియాలో గాని, ఇరాన్ విషయమై గాని అమెరికా, ఇజ్రాయెల్‌ల లక్ష్యాలు పూర్తిగా ఒకటి కావు. అమెరికాకు కావలసింది ఆధిపత్యం, చమురు. ఇజ్రాయెల్ కోరుకునేది ఏమిటో పైన చూసాము. పోతే, తమతమ లక్ష్యాల సాధనకు ఇరువురు అనుసరించే విధానాలు, పద్ధతులలో కొన్ని పోలికలు, కొన్ని తేడాలు ఉన్నాయి. అది కూడా పైన చూసాము. అమెరికా పని దౌత్యమార్గంలో వత్తిడులు, ఆర్థికంగా దెబ్బతీయటం, సైనికంగా బెదిరించటం, చివరకు సామంత రాజ్యంగా మార్చుకోవటం. ఇజ్రాయెల్‌కు ఇవి అక్కరలేదు. ఈ పద్ధతులతోనూ పని లేదు. వారి ఏకైక లక్షం, పద్ధతులూ పైన చెప్పుకున్నవి మాత్రమే. అందుకు తమ శక్తి చాలదు గనుక అమెరికాను, వీలైనంతవరకు యూరోపియన్ దేశాలను తోడు చేసుకోవాలి. అందుకు యథాతథంగా వారి విధానాలు కూడా సానుకూలమన్నది అట్లుంచి, దానికి అదనంగా ఇరాన్ అణ్వస్త్రాలంటూ, టెర్రరిజం అంటూ, మరొకటి అంటూ నిజాలూ, అబద్ధాలు ప్రచారం చేయటం, అమెరికా, యూరప్‌లలోని బలమైన యూదు లాబీల ద్వారా ప్రభావితం చేయటం వంటివి సాగించాలి. ఇదంతా వాస్తవంగా జరుగుతూ వస్తున్నదే తప్ప ఊహాగానం ఎంత మాత్రం కాదు. అంతెందుకు నిరుడు జూన్‌లో గాని, ఇపుడు గాని దాడులకోసం ట్రంప్‌ను ముగ్గులోకి దింపింది నెతన్యాహూయేనని అమెరికా విదేశాంగ మంత్రి రూబియో తదితర ఉన్నతస్థాయి అధికారులే స్వయంగా వెల్లడించారు. అందువల్లనే అమెరికా, ఇరాన్ చర్చలు ఒమన్ మధ్యవర్తిత్వం ద్వారా దాదాపు చివరకు వచ్చిన దశలో ఇజ్రాయెల్ పన్నుగడల కారణంగా భంగపడి యుద్ధం మొదలైంది. యుద్ధం ఆరంభించింది ఇజ్రాయెల్ అని, అందుకు ఇరాన్ ఎదురుదాడులు పశ్చిమాసియాలోని తమ స్థావరాలపై కూడా జరగగలవని భావించి, ఆ ప్రకారం ఇరాన్ కూడా హెచ్చరించినందున, తాము యుద్ధంలోకి రావలసివచ్చిందన్నది కూడా రూబియో చెప్పిన మాటే.



ప్రస్తుతానికి కనిపిస్తున్న చిత్రం ఇది. ఇవన్నీ ఇట్లుంచి అణ్వస్త్ర ప్రయోగం విషయానికి వద్దాము. ఇరాన్‌ను వెనిజులా వలెనే భయపెట్టి లొంగ దీసేందుకు వారాల తరబడి భారీ ఎత్తున సైనిక సన్నాహాలు చేసినప్పటికీ ఇరాన్ ధిక్కరించి నిలవటం అమెరికా, ఇజ్రాయెల్‌లకు కొరుకుడు పడనిది అయింది. అయితే కొన్ని కథనాలు సూచిస్తున్న ప్రకారం, చర్చలలో తమను మరిన్ని షరతులకు అంగీకరింపజేసేందుకు సైనిక సన్నాహాల వత్తిడి (వెనిజులా సందర్భంలోవలె) జరుగుతున్నది తప్ప నిజంగా దాడులు జరగకపోవచ్చునని ఇరాన్ నాయకత్వం భావించిందేమో తెలియదు. ఆ వివరాలు ఎట్లున్నా, చివరకు ఫిబ్రవరి 28న ఆకస్మికంగా మొదట ఇజ్రాయెల్, ఆ వెంటనే అమెరికా దాడులు ప్రారంభించాయి. తమ యుద్ధ లక్షాలపై ట్రంప్ ఒక వీడియో విడుదల చేసారు. తొలి దాడులలో తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్న ఇరాన్ అంతలోనే తేరుకుని ఎదురు యుద్ధం ప్రారంభించింది.

# కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

## డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా పార్టీలకు ప్రచారం

## దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో ఉచిత ప్రసారం

**న్యూఢిల్లీ,**

నాలుగు అసెంబ్లీ ఎన్నికల వేళ భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలకు ఉచిత ప్రసార సమయం కోసం డిజిటల్ వోచర్లను కేటాయిస్తున్నట్టు ప్రకటించింది. దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో మాత్రమే ఈ ఉచిత ప్రసార అవకాశం ఉంటుంది. త్వరలో అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ ఉచిత ప్రసార అవకాశం కల్పించింది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని 39ఏ సెక్షన్ కింద రాజకీయ పార్టీలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్టు ఈసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాలు/కేంద్ర పాలిత




ప్రాంతాల్లో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు ఐటీ ఎ÷-లాట్‌ఫాం ద్వారా ఈ డిజిటల్ టైమ్ వోచర్లు జారీ చేస్తున్నట్టు పేర్కొంది. ఈ బ్రాడ్‌కాస్ట్ విండో అభ్యర్థుల జాబితా విడుదలైన తేదీ నుంచి ప్రారంభమై పోలింగ్‌కు రెండ్రోజుల ముందు వరకూ కొనసాగుతుందని తెలిపింది. రాష్ట్ర/యూటీ స్థాయిలో పారదర్శకంగా డ్రా నిర్వహించడం ద్వారా బ్రాడ్‌కాస్ట్ స్లాట్‌లు నిర్ధారిస్తారు. ప్రతి పార్టీకి దూరదర్శన్, అల్ ఇండియా రేడియాలో 45 నిమిషాల ఉచిత ప్రసార సమయం కేటాయిస్తారు. గత అసెంబ్లీ సమయంలో పార్టీల పనితీరు ఆధారంగా కూడా అదనపు ప్రసార సమయం కేటాయించే వీలుంటుంది. సాంకేతిక, రెగ్యులేటరీ ప్రమాణాలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు ట్రాన్స్‌క్రిప్టులు, రికార్డింగ్‌లను ముందుగానే సమర్పించాల్సి ఉంటుంది. ఆయా రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను సమష్టిగా వ్యక్తం చేసేందుకు వీలుగా ప్రసార భారతి ప్యానల్ డిస్కషన్లు, డిబేట్లను కూడా నిర్వహిస్తుంది. చిత ప్రసార సమయం కేటాయింపు ద్వారా రాజకీయ పార్టీలు తమ విధానాలను, ప్రచారాన్ని ప్రజల్లోకి సులభంగా తీసుకువెళ్లవచ్చని ఈసీఐ భావిస్తోంది. ఇది ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచి, సమాన అవకాశాలు కల్పించే డిజిటల్ చొరవగా పేర్కొంటోంది. ఇటీవల ఐదు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించింది. కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో ఒకే దశలో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగుతుంది. పశ్చిమబెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ ఉంటుంది. నాలుగు రాష్ట్రాలు, పుదుచ్చేరిలో మే 4న ఫలితాలు వెలువడతాయి.

# యుఎన్ఐ ఆఫస్ స్వాధీనం

## జర్నలిస్టులను బయటకు పంపిన పోలీసులు

## హైకోర్టు ఆదేశాలతో కేంద్రం నిర్ణయం

**న్యూఢిల్లీ,**

దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా వార్తా ఏజెన్సీ యుఎన్ఐ ఆఫీసును శుక్రవారం రాత్రి మూసివేశారు. పారామిలిటరీ దళాలు, ఢిల్లీ పోలీసులు సంయుక్తంగా ఆ ఆఫీసుపై దాడి చేశాయి. సుమారు 50 మంది జర్నలిస్టులను ఆ ఆఫీసు నుంచి బయటకు గెంటివేశారు. భూ వివాదం నేపథ్యంలో కోర్టు ఆదేశాల ప్రకారం రఫీ మార్గ్‌లో ఉన్న యూఎన్ఐ ఆఫీసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం లాండ్ అండ్ డెవలప్మెంట్ ఆఫీసర్లకు రక్షణ కల్పించేందుకు యూఎన్ఐ సిబ్బందిని ఖాళీ చేయించినట్లు డిప్యూటీ కమిషనర్ సచిన్ శర్మ తెలిపారు. అయితే తమకు ఎటువంటి నోటీసు ఇవ్వలేదని యూఎన్ఐ తన ప్రకటనలో తెలిపింది. బలవంతంగా ఆఫీసును ఖాళీ చేయించినట్లు ఆ సంస్థ ఆరోపించింది. కొందరు ఉద్యోగులను ఈడ్చుకెళ్లారని యూఎన్ఐ పేర్కొన్నది. న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన భూకేటాయింపును రద్దు చేయడంతో శుక్రవారం రాత్రి పోలీసుల యూఎన్ఐ ఆఫీసును సీజ్ చేశారు. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో యూఎన్ఐ ఆఫీసును ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రభుత్వ చర్య పత్రికా స్వేచ్ఛపై దాడిగా యూఎన్ఐ పేర్కొన్నది. నాలుగు దశాబ్దాల క్రితం కేటాయించిన భూమిపై ఏజెన్సీ ఇంత వరకు నిర్మాణం చేపట్టలేదని హైకోర్టు తన తీర్పులో పేర్కొన్నది.1979 భూ కేటాయింపు చట్టం ప్రకారం భూమి తీసుకున్న రెండేళ్లలోనే నిర్మాణాన్ని చేపట్టాలి, కానీ యూఎన్ఐ ఆ పనిచేయలేదని హైకోర్టు వెల్లడించింది.

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మంటలు

## డ్రైవర్ అప్రమత్తతో ప్రయాణికులు క్షేమం

**విజయనగరం,**

జిల్లాలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. రామభద్రాపురం మండలం తారాపురం వద్ద బస్సులో నుంచి మంటలు చెలరేగాయి. దీంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. భువనేశ్వర్ నుంచి మల్కాన్‌గిరి వెళ్తుండగా వెనుక టైర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. బస్సు వెనుక టైర్ పేలి మంటలు అంటుకోవడంతో అప్రమత్తమైన డ్రైవర్.. వెంటనే ప్రయాణికులను దించేశాడు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఘటన సమయంలో బస్సులో మొత్తం 42 మంది ప్రయాణికులు ఉండగా.. ఎవరికీ ఏ గాయం కాలేదు. అయితే బస్సు మాత్రం పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో ఒడిశాకు చెందిన ఒక ఎమ్మెల్యే కూడా ప్రయాణం చేస్తున్నట్లు సమాచారం. కాగా, బస్సు ప్రమాదం గురించి సమాచారం అందుకున్న ÷ర్ సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఇక పోలీసులు కూడా ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు.

# పాల ఉత్పత్తి దారులు నమోదు తప్పనిసరి

## పశుసంవర్ధక శాఖ సంచాలకులు దామోదర్ నాయుడు..

**విజయవాడ,**

:పాల సహకార సంఘాలలో సభ్యులు కాని పాల ఉత్పత్తి మరియు విక్రయదారులు తమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు ఎఫ్ఎస్ఎస్ఎఐలో నమోదు చేసుకోవలెనని పశు సంవర్ధక శాఖ సంచాలకులు టి. దామోదర్ నాయుడు పాల విక్రయదారులకు సూచించారు. సహకార సంఘాల్లో సభ్యులుకాని పాల ఉత్పత్తి మరియు విక్రయదారులు తప్పనిసరిగా అనుమతులు పొందిన పిమ్మట మాత్రమే తమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఇటీవల రాష్ట్రంలో పాల కల్తీకి సంబందించిన ఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. ఈ నేపథ్యంలో పాల ఉత్పత్తి మరియు విక్రయదారుల నమోదు / లైసెన్సింగ్ నియమావళిని తప్పనిసరిగా అనుసరించాలని ఆయన తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా పశుసంవర్ధక శాఖాధికారులు తమ నిర్దేశిరచబడిన అధికార బృందాలచే కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి పాల ఉత్పత్తి మరియు విక్రయదారులు ఈ÷ూంఎ లో సంబంధిత నమోదు / లైసెన్స్ కలిగి ఉన్నారా? లేదా? అని నిర్దేశిరచడం జరుగుతుందని చెప్పారు. ÷ూల ఉత్పత్తి మరియు విక్రయదారుల పాలు ఇతర ఉత్పత్తుల నిర్వహణ సురక్షితమైన మరియు నాణ్యమైన విధానంలో జరుగుతోందని పశుసంవర్ధక శాఖ అధికారులు ధ్రువీకరించడం జరుగుతుందన్నారు. నిబంధనలు పాటించని సందర్భంలో తగిన చర్యలు అనేవి తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ÷ూష్ట్రం లోని పాలు మరియు వాటి ఉప ఉత్పత్తుల వినియోగదారులు అందరూ ఈ విషయంలో తగిన అవగాహనతో ఉండాలని తెలిపారు. ఏదైనా పాల ఉత్పత్తి మరియు విక్రయ నిర్వహణలో ఆహార భద్రతా ప్రమాణాలను పాటించని పాల విక్రయదారుల ఎడల ఫిర్యాదులను మీ సమీప ఆహార భద్రతా అధికారి వారికి తెలియజేయమని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా పాల ఉత్పత్తి మరియు విక్రయదారులు ఏ విధమైన లోటుపాట్లు ఫిర్యాదులు లేకుండా పాలు ఉపఉత్పత్తుల విక్రయాలు సమగ్రంగా చేసుకోవాలన్నారు. అధికారుల పర్యవేక్షణ తనిఖీలు సక్రమంగా ఉండేందుకు వినియోగదారుల నుండి ఫిర్యాదులు అనేవి రాకుండా ఉండేందుకు విక్రయ దారులు ఈ÷ూంఎ లో లైసెన్స్ నమోదు చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ సంచాలకులు టి. దామోదర్ నాయుడు ఈ సందర్భంగా సూచించారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# వాక్ స్వాతంత్రానికి సంకెళ్లా: -అన్నెపర్తి



న్యూస్ వార్ చందూర్ మార్చి 23

గత ఎన్నికల్లో ఎలాగైనా అధికారం చేజిక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవికాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారం చేజిక్కించుకుని, ప్రభుత్వంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ వాటి ఊసే ఎత్తకుండా అధికారాన్ని అనుభవిస్తూ కాలం గడుపుకుంటూ వస్తుందని. గ్రూపు రాజకీయాలతో ఎక్కడ తన ముఖ్యమంత్రి పదవికి గండం ఏర్పడుతుందోమోనని రేవంత్ రెడ్డి  అనుక్షణం ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడం తోటి, మంత్రి పదవులు దక్కని నేతలు మంత్రి పదవుల కోసం వెంపర్లాడటంతోటి, మంత్రులుగా అధికారాన్ని చెలాయిస్తున్న వారు తమ పీఠాలు కదలకుండా చూసుకోవడం తోటే, కాంగ్రెస్ పాలనా కాలం గడిచిపోతుందని కాబట్టి ఈ పరిస్థితుల్లో వారు అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కూడా అమలు చేయలేకపోతున్నారు కాబట్టి ప్రజా సంక్షేమాన్ని మరిచిన కాంగ్రెస్ పార్టీ వైఖరిని గమనించిన బిజెపి పార్టీ ప్రభుత్వవైఫల్యాలపై నిరసన వ్యక్తం చేస్తూ వారిచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయమని అడిగేందుకు అసెంబ్లీకి వెళుతున్న సమయంలో తమను అరెస్టు చేయడం అన్యాయమని ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు ఉన్నటువంటి వాక్ స్వాతంత్రాన్ని ముందస్తు అరెస్టు పేరుతో  అణగ త్రొక్కాలని చూస్తున్నారని భాజపా నాయకులు అన్నిపర్తి యాదగిరి తెలియజేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో చామలపల్లి సర్పంచ్ ముదిగొండ ఆంజనేయులు,భూతరాజు శ్రీహరి,బోడ అంజనేయులు,దొటి కిరణ్ కుమార్ మొదలైన వారు ఉన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామంగా అల్లందేవిచెర్వు

న్యూస్ వార్ చౌటుప్పల్ 23

మానవ మనుగడకు ప్రమాదకారిగా మారుతున్న ప్లాస్టిక్ భూతం నుండి పర్యావరణాన్ని రక్షించే చర్యల్లో భాగంగా ఈరోజు నుండి గ్రామంలోని ప్రజలు ఎవరు కూడా ప్లాస్టిక్ కవర్లు వినియోగించ కూడదని కిరాణా షాపులలోను మరియు కూరగాయల అంగడిలో ప్లాస్టిక్ కవర్లు వినియోగించరాదని అలందేవిచెర్వు గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి సుర్వి సౌజన్య రాజ్ గౌడ్ అధ్యక్షతన పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. అలాగే గ్రామప్రజలలో ఎవరైనా మరణించినప్పుడు వారి కుటుంబ సభ్యుల  కోరిక మేరకు గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని ఉచితంగా అందించాలని గ్రామ సభలో తీర్మానించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ ముచ్చర్ల కవితస్వామి మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్బు అక్రమాలపై విచారణ చేయండి

- అక్రమ వసూళ్లు -- లెక్కలపై అనుమానాలు
- తాళాలు  కొద్దిమందికే..  ఇతర జర్నలిస్టులకు ప్రవేశం నిరాకరణ
- కలెక్టర్ తక్షణ విచారణ చేయాలి
- టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్-2843) డిమాండ్

న్యూస్ వార్ ఖమ్మం, మార్చి 23:

ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో జరుగుతున్న వ్యవహారాలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. జర్నలిస్టుల ఉమ్మడి వేదికగా ఉండాల్సిన ప్రెస్ క్లబ్‌ను కొందరు వ్యక్తులు తమ ఆధీనంలోకి తీసుకుని 'ప్రైవేట్ క్లబ్'లా నడుపుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్-2843) జిల్లా కమిటీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణలు లోకల్ బాడీస్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. సభ్యత్వాల పేరుతో రూ.1000 నుంచి రూ.3000 వరకు ఎటువంటి నిబంధనలు, రశీదులు లేకుండా అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని నేతలు ఆరోపించారు. ఈ నిధులపై ఎటువంటి లెక్కలు, ఖాతాలు వెల్లడించకపోవడం అనుమానాస్పదమని పేర్కొన్నారు. ఇప్పటివరకు క్లబ్ నిధులపై ఆడిట్ నిర్వహించలేదని, లెక్కలు అడిగితే బెదిరింపులకు దిగుతున్నారని విమర్శించారు. ప్రెస్ క్లబ్ తాళాలు కూడా కొద్దిమంది వ్యక్తుల వద్దే ఉండటం, ఇతర జర్నలిస్టులకు ప్రవేశం నిరాకరించడం, వాట్సాప్ గ్రూపుల్లో ఇతర యూనియన్ ప్రతినిధులకు అడ్మిన్ హక్కులు ఇవ్వకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని టిడబ్ల్యూజెఎఫ్ నేతలు తెలిపారు. ఇటీవలి కాలంలో జర్నలిస్టులను అడ్డుకోవడం, బెదిరించడం వంటి ఘటనలు చోటుచేసుకోవడం ప్రెస్ స్వేచ్ఛపై నేరుగా దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ తక్షణం జోక్యం చేసుకుని ప్రెస్ క్లబ్‌లో జరుగుతున్న అక్రమాలపై



సమగ్ర విచారణ జరిపించాలని, అక్రమ వసూళ్లపై ఆడిట్ నిర్వహించి లెక్కలు బహిర్గతం చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ సమాన హక్కులు కల్పించాలని టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్-2843) నేతలు డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, నగర అధ్యక్షులు గెంటేల కుమార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, నాగకృష్ణ, శ్రీధర్, వెలిగొండ వెంకట్, రవి, మొగిలి నాగేశ్వర రావు, ఎం.ఎస్. చిన్ని, మామిడాల వీరబాబు, తానంగి భిక్షం, పాగ యోనా, తిరుపతి కొండలరావు, పి.శ్రీను, సవల బాలరాజు, నీరుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

న్యూస్ వార్ చౌటుప్పల్ మార్చ్ 23



స్వర్గీయ తాటి రామచంద్రం సేవా సమితి, రాజీవ్ యూత్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఈరోజు మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్  ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కీర్తిశేషులు తాటి రామచంద్రం చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్  అధ్యక్షుడిగా, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా మరియు కాంగ్రెస్ పార్టీకి వారు చేసిన సేవలను గుర్తుచేశారు. వారి జ్ఞాపకార్థంగా సేవా సమితి చైర్మన్ తాటి వెంకటేశం. ప్రతి సంవత్సరం



వేసవికాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహాన్ని తీరుస్తున్నందుకు వారిని అభినందిస్తూ భవిష్యత్తులో ఈ సేవా కార్యక్రమాలను వివిధ రంగాలలో విస్తృతపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి చైర్మన్ తాటి వెంకటేశం, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, కౌన్సిలర్లు పిల్లలమర్రి మధుసూదన్, పాక చిరంజీవి, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అధ్యక్షుడు బొబ్బిళ్ళ మురళి, ప్రధాన కార్యదర్శి చెరుకు లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోశిక రవి, గుర్రం వెంకటేశం, గోశిక ప్రభాకర్, బొబ్బిళ్ళ రాజేందర్, రఫీ,బొంగు రమేష్,వర్కాల రాము గౌడ్,గుర్రం శ్రీనివాసు, అవురేనీ రమేష్,ఎస్కే జానీ బాబు,గుర్రం పాండురంగం. మొదలైన వారు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాల ఫలాలు క్షేత్రస్థాయికి చేరాలి

జిల్లా కలెక్టర్  చంద్రశేఖర్

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికను సీరియస్ గా తీసుకోండి

ఏప్రిల్ 2 గ్రామ సభల్లోగా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలి

యూటిలైజేషన్ సర్టిఫికెట్లను వెంటనే సమర్పించాలి

జిల్లాలో  ఏబీసీ  కేంద్రాల ఏర్పాటుకు ఆదేశం



నల్లగొండ

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు



క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపించేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ తర్వాత జిల్లా అధికారులతో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ను సీరియస్ గా తీసుకోవాలి. ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం చేయవద్దు. గతంలో ఆదేశించినట్లు ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ సభలో ప్రభుత్వ ప్రాధామ్య పథకాలు, 6 గ్యారంటీలకు సంబంధించి గ్రామపంచాయతీ, మండల, మున్సిపల్,జిల్లా వారిగా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాను తక్షణమే తయారు చేసి సిపిఓ కు సమర్పించాలి. మండల ప్రత్యేక అధికారులు మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలను సందర్శించి ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చురుకుగా నిర్వహించాలి. క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలి. జనగణనకు సంబంధించి తక్షణమే ఎన్యూమరేషన్ బ్లాక్ లను నిర్ణయించడంతోపాటు, సూపర్వైజర్ల తుది జాబితాను రూపొందించాలి. అంతేకాక నియామకపు తరువులు జారీ చేయాలి. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న దృష్ట్యా వివిధ పథకాల కింద నిధులు పొందిన అధికారులందరూ తక్షణమే యుటీలైజేషన్ సర్టిఫికెట్లను సమర్పించాలి. జంతు సంరక్షణ లో భాగంగా మిర్యాలగూడలో చేపట్టిన ఏబీసీ  స్టెరిలైజేషన్ కేంద్రం పనులను వేగవంతం చేయాలి. మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ప్రతిరోజు పనులు జరిగేలా చూడాలి. దేవరకొండ ఆర్డిఓ దేవరకొండలో ఏబి సి కేంద్రం ఏర్పాటుకు రెండు ఎకరాల స్థలాన్ని చూడాలి. అందరూ మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి అన్ని మేజర్ గ్రామపంచాయతీలు, అన్ని మున్సిపాలిటీలలో ఏబీసీల ఏర్పాటుకు స్థలాన్ని చూడాలి. కుక్కల రిహాబిలిటేషన్ గాను నల్గొండ మున్సిపల్ కమిషనర్ నల్గొండలో కుక్కల షెల్టర్ ను  ఏర్పాటు చేయాలి. ప్రత్యేకించి ప్రభుత్వ సంస్థల ఆవరణలలో సంచరించే కుక్కలకు సెంటర్లకు తరలించే ఏర్పాటు  చేయాలి. 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఒక రోజు "దత్తత" కార్యక్రమాన్ని నిర్వహించి ఆవులు, కుక్కలను దత్తత ఇచ్చేలా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రమేష్  చూడాలి. దీనికి మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ సహకార అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ, తదిత అంశాలపై సమీక్షించారు. కాగా ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 40 పిటిషన్లు, ఇతర శాఖలకు 43 పిటిషన్లు, మొత్తం 83 ఫిర్యాదులను ప్రజలు ప్రజావాణిలో సమర్పించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ  అమిత్, రెవెన్యూ అదనపు కలెక్ట్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,